క్లుప్తంగా

మహిళలకు వైద్యపరీక్షలు



వెంకటాపురం(కె) మండల పరిధిలోని మరికాల ఆరోగ్య మహిళ కేంద్రంలో మహిళలకు వైద్య పరీక్షలను ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 91 మంది మహిళలకు వైద్య పరీక్షలను నిర్వహించి వారి వద్ద నుంచి రక్త నమూనాలను సేకరించారు. సేకరించిన రక్త నమూనాలను పరీక్షలకు ములుగు ఏరియా వైద్యశాలకు పంపించినట్లు వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

అధిక ఫీజులను అరికట్టాలి

ములుగు రూరల్: ప్రైవేట్ స్కూళ్లలో వసూలు చేస్తున్న అధిక ఫీజులను అరికట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు దుర్గం రాజ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలలో యూనిఫాం, పాఠ్యపుస్తకాలను అధిక రేట్లకు అమ్మకాలు చేపడుతూ నిరుపేద విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండి పడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

ఉత్తమ అవార్డు అందజేత



వాజేడు: వాజేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు ఉపన్యాసకుడు డాక్టర్ అమ్మిన శ్రీనివాస రాజుకు ఉత్తమ ఉపన్యాసకులు పురస్కారం లభించింది. ఈ మేరకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ కృష్ణ ఆదిత్య ఈ పురస్కారాన్ని ఆయనకు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ జిల్లా విద్యాధికారి పుల్లఖండం వెంకటేశ్వర్లు, వాజేడు జూనియర్ కళాశాల ప్రిన్స్‌పల్ విజయకుమార్ ఉన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



వెంకటాపురం(ఎం): మండలంలోని బుర్గుపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు వారం రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరి, తిరిగి మంగళవారం బీఆర్ఎస్‌లో రెడ్కో చైర్మన్ సతీష్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి ఆధ్వర్యంలో చేరినట్లు మండలాధ్యక్షుడు లింగాల రమణారెడ్డి తెలిపారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో కృష్ణలీల, నీలాల రాజు, బండ బద్రి, రవిలతో పాటు మరో 20 మంది కార్యకర్తలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్క రమేష్, బుర్ర సమ్మయ్య, అశోక్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



ములుగు రూరల్: మండలంలోని కాశిందేవిపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు రాజాహుస్సేన్ తండ్రి అంకూష్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్‌కుమార్, గంగస్వామి కృష్ణారెడ్డి, దొడ్డిపెల్లి రఘుపతి, తాహెర్ పాషా, పాలకుర్తి శ్రీనివాస్‌గౌడ్, ఇందారపు మహేష్ పరామర్శించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

భూసార పరీక్షలు చేయించుకోవాలి



టేకుమట్ల(రేగొండ): రైతులు భూసార పరీక్షలు చేపించుకుని పంటలను వేసుకోవాలని మారీ స్వచ్ఛంద సంస్థ అధికారి ఉపేందర్‌రెడ్డి సూచించారు. మంగళవారం రేగొండ మండలంలోని రంగయ్యపల్లిలో భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంటల దిగుబడి సాధించాలంటే రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేపించుకోవాలన్నారు. అనంతరం పసిడి పంట ఫౌండేషన్ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. భూసారం పెంచుకునేందుకు సుమారు 15–20 రకాల ధాన్యాలతో పాటు, పచ్చిరొట్టను భూమిలో వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ములుగు రూరల్: పాఠ్యపుస్తకాలు అందిస్తున్న ఎస్సై పవన్‌కుమార్



మంగపేట: రాగి జావ పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ శ్రీధర్



ఏటూరునాగారం: ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో, కళాశాలల్లో మంగళవారం విద్యాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు జాతీయ జెండా ఆవిష్కరించి గ్రామాల్లో విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించారు. విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. మన బడి–మన ఊరు కార్యక్రమంలో భాగంగా నిర్మించిన నూతన నిర్మాణాలను ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. పలు పాఠశాలలల్లో పదో తరగతిలో టాపర్లుగా నిలిచిన వారికి బహుమతులు అందించి సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. ప్రైవేట్‌కు దీటుగా మెరుగైన సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



ఏటూరునాగారం: ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



వెంకటాపురం(కె)లో..



ములుగు రూరల్: విద్యార్థులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



ఏటూరునాగారంలో..



కన్నాయిగూడెంలో..



కన్నాయిగూడెంలో..



ఏటూరునాగారం: డిజిటల్ క్లాస్‌రూమ్‌లను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు



మంగపేటలో..



మంగపేట: విద్యార్థులను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్



వెంకటాపురం(ఎం)లో..



కన్నాయిగూడెం: బుట్టాయిగూడెంలో..

విద్యార్థుల హాజరుశాతం పెంచాలి



మాట్లాడుతున్న ఇలా త్రిపాఠి

వాజేడు: విద్యార్థుల హాజరుశాతం పెంచాలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మండల పరిధిలోని నాగారం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన విద్యా దినోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా విద్యార్థులకు పుస్తకాలు, యునిఫాంలు అందజేశారు. అలాగే రాగిజావను పంపిణీ చేశారు. పాఠశాల ఆవరణలో హరిత హారంలో భాగంగా మొక్కలను నాటారు. విద్యార్థులకు వ్యాచరచన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా నిర్మించిన పాఠశాల నూతన గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందాయని తెలిపారు. విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, మండల ప్రత్యేకాధికారి సర్దార్ సింగ్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ విజయ, ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు తదితరులు ఉన్నారు.



పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఇలా త్రిపాఠి

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి



మాట్లాడుతున్న కలెక్టర్ కృష్ణ ఆదిత్య

ములుగు: ఇసుక రీచ్‌ల నుంచి ఇసుక అక్రమ రవాణా జరుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కృష్ణ ఆదిత్య సూచించారు. ఈ మేరకు మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ కృష్ణ ఆదిత్య జిల్లా స్థాయి ఇసుక కమిటీతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక లారీలు ఓవర్ లోడ్‌తో వెళ్లడాన్ని ఎప్పటికప్పుడు గమనించి అరికట్టాలన్నారు. రాత్రి సమయాల్లో రోడ్డు పక్కన లారీల పార్కింగ్ చేయడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇసుక రీచ్‌లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఉమ్మడి పర్యవేక్షణ చేసి నివేదిక సమర్పించాలన్నారు . ఇసుక పర్మిషన్లను అటవీశాఖ అధికారులకు తెలియజేసి క్లియరెన్స్ తీసుకోవాలన్నారు. జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ప్రతిపాదనల మేరకు వాజేడు మండలంలో 3, వెంకటాపురం(కె) మండలంలో 4, మంగపేట మండలంలో 4 రీచ్‌లకు డీఎల్ఎస్‌సీ ఆమోదించినట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం మంగపేట మండల పరిధిలోని హేమాచల క్షేత్రంలో నిర్వహించనున్న ఆధ్యాత్మిక దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ రామాచారి, టీఎస్ఎండీసీ పీఓ శ్రీధర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ విశ్వప్రసాద్, తహసీల్దార్లు శ్రీనివాస్, సర్వర్, సలీం, నాగరాజు, పెసా కో ఆర్డినేటర్ కొముురం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న లక్ష్మీనారాయణ

మంగపేట: మండలంలోని తిమ్మంపేటకు చెందిన నాగేంద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకుంది. ఈ మేరకు ఆమెకు ముఖ్యమంత్రి మంత్రి సహాయనిధి నుంచి మంజూరీ అయిన రూ.60,000 చెక్కును బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ శాఖమంత్రి దయాకర్‌రావు, జిల్లా సీనియర్ నాయకులు కాకుల మర్రి లక్ష్మణ్‌బాబు చొరవతో చెక్కు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజుయాదవ్, రాజేందర్, నరేందర్, బాబు, రఘు, వెంకటేష్, సమ్మయ్య, శ్రీనివాస్‌చారి, సందీప్, మాణిక్యం, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

‘మంద కృష్ణ మాదిగ దళిత ద్రోహి’



మాట్లాడుతున్న రామ్మూర్తి

ఏటూరునాగారం: మంద కృష్ణ మాదిగ దళిత ద్రోహి అని, బీజేపీకి అమ్ముడు పోయాడని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పసుల రామ్మూర్తి అన్నారు. మండల పరిధిలోని రామన్నగూడెంలో మాలమహానాడు ముఖ్యనాయకుల సమావేశం యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కాళ్ల రామకృష్ణ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి రామ్మూర్తి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజాసంఘాలు, దళిత సంఘాలు దళితుడిని ముఖ్యమంత్రి చేసే రాజకీయ పార్టీలకు మద్దతు చెప్పాలన్నారు. కానీ మందకృష్ణ మాదిగ దళితులు ముఖ్యమంత్రి కాకుండా మనువాదులకు అమ్ముడుపోయి బీజేపీకి మద్దతు ఇవ్వడం నీతిమాలిన చర్య అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే భట్టి విక్రమార్క ఎస్సీ వర్గీకరణ కానివ్వడని మాదిగలను రెచ్చగొట్టడం భావ్యం కాదన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయం పార్లమెంటులో ఉందని సుప్రీంకోర్టు తేల్చి చెప్పినప్పటికీ ప్రజలను పక్కదారి పట్టించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గోస్కుల రాంబాబు, సీనియర్ నాయకులు మాధరి రామయ్య, నియోజకవర్గం అధ్యక్షుడు గద్దల సత్యం, సీనియర్ నాయకులు జూపాక అర్జున్, కారం పోశాలు, ఏటూరునాగారం మండల అధ్యక్షుడు మాధరి రాంబాబు, లక్ష్మినర్సు, బండి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

వెంకటాపురం(కె): ఏటూరునాగారంలో ఈ నెల 24న నిర్వహించే ఎమ్మార్పీస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు యాసం మహేష్ అన్నారు. ఈ మేరకు మహాసభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ కోసం జరుగుతున్న పోరాటం చివరి దశకు చేరుకుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పుల్లూరి కరుణాకర్, జిల్లా నాయకులు శ్యాంబాబు, సాంబశివరావు, మంగపేట ఇన్‌చార్జ్ సురేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి ప్రాధాన్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

భూపాలపల్లి రూరల్: రైతు సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ అధికారులు, రైతుబంధు సమితి నాయకులు, ఫర్టిలైజర్ యాజమానులు, రైస్ మిల్లర్ల యాజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 1001 సాగు వల్ల మిల్లర్లకు ఎగుమతిచేయగంలో ఇబ్బందుల దృష్యా ప్రభుత్వం ఆ రకాన్ని సాగు చేయవద్దని తెలిపారు. ఫర్టిలైజర్‌షాపుల యజమానులు ఈ విత్తానాలను రైతులకు అమ్మవద్దన్నారు. వర్షాలు మోస్తారుగా కురిసిన తర్వాతనే విత్తనాలు విత్తాలన్నారు. ఇటీవల నష్టపోయిన పంటలకు పది రోజుల్లో పరిహారం అందించనున్నట్లు తెలిపారు. ఈ నెల చివరిలో రైతులకు రైతుబంధు వేయనున్నారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ భాస్కర్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు హింగే మహేందర్, ఫర్టిలైజర్ షాపుల జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



ఏటూరునాగారం: ఆర్థిక సాయం అందజేస్తున్న అప్పయ్య, సిబ్బంది

ఏటూరునాగారం: మండల పరిధిలోని రొయ్యూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మండల కేంద్రానికి చెందిన ఆశవర్కర్ స్వప్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య పిలుపు మేరకు జిల్లాలో పనిచేస్తున్న ఆరోగ్య శాఖ ఉద్యోగులు అందించిన మొత్తం రూ.1,11,416లను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ.. విరాళాలు అందించిన ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్, వైద్యాధికారులు, కార్యాలయ సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మంగపేట: మండలంలోని రాజుపేటకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శంకపల్లి వెంకటరమణయ్య కుమార్తె ఇందిర ఇటీవల మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబానికి పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పోట్రు సమ్మయ్య ఆధ్వర్యంలో పరామర్శించి రూ.28,000 నగదను ఆర్థిక సాయంగా మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ బ్లాక్ కార్యదర్శి తుమ్మూరి రాంరెడ్డి, జిల్లా సోషల్‌మీడియా ఇన్‌చార్జ్ నాగేంద్రబాబు, నాయకులు వెంకటేశ్వర్లు, యదగిరి, బాలకృష్ణ, ముఖర్జీ, శ్రీనివాస్, బాబూరావు, హనుమంతరావు, రఘు, నాగశ్రీను, రాజారత్నం, పుల్లారావు, శ్రీను, భీస్మా, రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



మంగపేట: నగదు అందజేస్తున్న నాయకులు

గుడుంబా, బెల్లం స్వాధీనం



అరెస్టు చూపుతున్న పోలీసులు

వాజేడు: అక్రమంగా తరలిస్తున్న గుడుంబా, బెల్లం స్వాధీనం చేసుకున్నట్లు పేరూరు ఎస్సై రుద్రారపు హరీష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం .. మండల పరిధిలోని టేకులగూడెం గ్రామ శివారులో మంగళవారం సాయంత్రం వాహన తనిఖీలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమయంలో ఏటూరునాగారం మండల పరిధిలోని శివాపురం గ్రామానికి చెందిన కోరం శంకర్, వాజేడు మండలం చంద్రుపట్లకు చెందిన ఇండ్ల సమ్మక్క వద్ద 50 లీటర్ల గుడుంబా లభించినట్లు తెలిపారు. అలాగే వాజేడు మండల పరిధిలోని మొరుమూరుకు చెందిన బండారి శ్రీనివాస్ 2 క్వింటాల్ల బెల్లం తీసుకువస్తుండగా పట్టుకుని ముగ్గురిని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం

కాటారం: అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం లభిస్తుందని సీడీపీఓ రాధిక అన్నారు. కాటారం మండలం ధన్వాడ, దామెరకుంట, అల్లీపూర్ గ్రామాల్లో మంగళవారం అంగన్‌వాడీ బడి బాట కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేపట్టారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ.. రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలందరిని అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దామెరకుంట ఎంపీటీసీలు బాసాని రవి, రాజమణి, సూపర్‌వైజర్ వీణ, పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు కారెంగుల శ్రీలత, రజిత, శ్రీలతరెడ్డి, వెంకటలక్ష్మి, ఈశ్వరి, సుజాత, పసుమతి, జయలక్ష్మి, త్రివేణి, రాజ్యలక్ష్మి, కౌసల్య, స్వప్న, రజిత పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలోని కైలాపూర్ శివారు శాంతినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడీపీఓ అవంతి హాజరై మాట్లాడుతూ.. పిల్లలను అంగన్ వాడి కేంద్రానికి పంపించాలని తల్లిదండ్రులను కోరారు. అనంతరం ముగ్గురు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జయపాల్, సూపర్‌వైజర్ జయప్రద, టీచర్లు రజిత ఉన్నారు.

అనుమానితులకు ఆశ్రయం ఇవ్వొద్దు



మాట్లాడుతున్న ఎస్సై సుధాకర్

మహాముత్తారం: గ్రామాల్లో అనుమానితులకు ఆశ్రయం ఇవ్వొద్దని ఎస్సై సుధాకర్ అన్నారు. మంగళవారం మండలంలోని సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని దండెపల్లి గుత్తికోయలగూడెంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. అనంతరం గొత్తికోయలతో మాట్లాడుతూ.. పిల్లలను బడికి పంపించాలని ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు కలిగి ఉండాలని వారికి సూచించారు. గూడెంలో ఏమైన సమస్యలంటే పోలీస్ స్టేషన్‌కు వచ్చి సమాచారం అందించాలని సూచించారు. ఎస్సై వెంట సీఆర్పీఎఫ్, సివిల్‌పోలీసులు ఉన్నారు.